# 27th Foundation Day of INCOIS

The Indian National Centre for Ocean Information Services (INCOIS), an autonomous institution under the Ministry of Earth Sciences (MoES), Government of India, celebrated its 27th Foundation Day (3rd February) at its Hyderabad campus on 9th February 2026. Since its establishment, INCOIS has grown into one of the leading institutes in the nation and internationally. The operational services provided by INCOIS, such as the Tsunami and Storm Surge Early Warnings, Ocean State Forecasts, Potential Fishing Zone advisories, and Ocean Data Services, are proven to have immense socio-economic benefits for a wide range of stakeholders and enhance the lives and livelihoods of coastal communities.

As per the programme schedule, the 27th Foundation Day celebrations commenced with an invocation followed by the lighting of the lamp.





## మూడేళ్లలో ఉపగ్రహాల సంఖ్య

# మూడు రెట్లు పెంచుతాం

- 2042 నాటికి చంద్రుడిపైకి మన వ్యోమగాములు
- ఇన్‌కాయిస్ ఆవిర్భావ దినోత్సవంలో ఇస్రో ఛైర్మన్

ఈనాడు, హైదరాబాద్: భారత ఉపగ్రహాల సంఖ్యను వచ్చే మూడు, నాలుగేళ్లలో మూడు రెట్లకు పెంచనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ ప్రకటించారు. భారత జాతీయ మహాసముద్ర సమాచార వ్యవస్థల కేంద్రం(ఇన్‌కాయిస్) 27వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఇన్‌కాయిస్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "2042 నాటికి మన వ్యోమగాముల్ని చంద్రుడిపైకి పంపి సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు ఇస్రో ప్రణాళిక రచిస్తోంది. అంతరిక్షంలో సొంతంగా మన స్పేస్‌స్టేషన్ నిర్మాణం దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. గత 27 ఏళ్లలో ఇన్‌కాయిస్ దేశీయంగా, అంతర్జాతీయంగా అగ్రగామి సంస్థగా ఎదిగింది. సునామీ, తుపాను హెచ్చరికలు, సముద్ర స్థితి అంచనాలు, సముద్రంలో చేపల లభ్యత ప్రదేశాలు, వాతావరణ మార్పుల గురించి విలువైన సమాచారాన్ని అందిస్తోంది" అని వివరించారు. ఈ సందర్భంగా సముద్ర సమాచార సేవలపై ఇన్‌కాయిస్ అభివృద్ధి చేసిన జెల్లీ ఏఐఏపీ, సముద్ర 2.0, శివాస్ యాప్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇస్రో-స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం. దేశాయ్, ఇంగ్లండ్‌కు చెందిన ప్లైమౌత్ మెరైన్ లాబొరేటరీ శాస్త్రవేత్త శుభా సత్యేంద్రనాథ్, కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి యతీందర్ ప్రసాద్, యూకేకు చెందిన మెట్ ఆఫీస్ శాస్త్రవేత్త గిల్ మార్టిన్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ బాలకృష్ణన్ నాయర్ సహా పలువురు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఇస్రో ఛైర్మన్ నారాయణన్. చిత్రంలో యతీందర్ ప్రసాద్, శుభా సత్యేంద్రనాథ్, గిల్ మార్టిన్, నీలేశ్ ఎం.దేశాయ్, బాలకృష్ణన్ నాయర్